క్లుప్తంగా

పోస్టర్ల ఆవిష్కరణ



స్టేషన్ మహబూబ్‌నగర్: రెమా వర్షిప్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో వచ్చేనెల 7, 8, 9 తేదీల్లో ఉపవాస ప్రార్థన పండుగలను నిర్వహించనున్నారు. ఈ మేరకు కార్యక్రమ పోస్టర్లను ఆదివారం జిల్లా కేంద్రంలోని చర్చి ఆవరణలో ఆవిష్కరించారు. పాస్టర్ బీఎస్ పరంజ్యోతి మాట్లాడుతూ పండుగలకు అంతర్జాతీయ ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ ఫ్రెడిపాల్, కేవీ.పాల్ రానున్నట్లు వివరించారు. జిల్లాలోని విశ్వాసులు పాల్గొనాలని కోరారు. సంఘ పెద్దలు దేవయ్య, శ్యామ్, భరత్, సాగర్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి చేయూత

హన్వాడ: మండలపరిధిలోని కారంతాండకు చెందిన ఎంబీబీఎస్ విద్యార్థిని ప్రీతికి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అండగా నిలుస్తున్నారు. తండ్రిని (శంకర్‌నాయక్) కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వైద్యవిద్యనభ్యసించడానికి ఇబ్బందులు పడుతున్న ఆమెకు అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఆయన ఈ మేరకు ఆదివారం రూ.1.70 లక్షలను బంధువుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాలు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం కొత్తగంజిలోని లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం పంచాగపఠనం, అర్చన, సేవాకాలం, పవిత్ర అధివాస హోమం, ఆరాధన, పవిత్రారోహణం, సాయంత్రం సాయమారాధన, మంత్రహోమాలు తదితర పూజలు నిర్వహించారు.

గోశాలలో హోమాలు

హన్వాడ: చిన్నదర్పల్లి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం గోశాలలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగ ప్రతిష్ఠాపన పురస్కరించుకుని నవగ్రహ హోమాలు, శివపార్వతుల కల్యాణం, అభిషేకాలను నిర్వహిస్తున్నారు. చివరిరోజు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కౌన్సిలర్ లతాశ్రీ, ఆలయ కమిటీ చైర్మెన్ పరందాములుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని ప్రార్థనలు

దేవరకద్ర రూరల్: వర్షాలు కురవాలని ఆదివారం కౌకుంట్ల మండల కేంద్రంలోని జామియా మసీదులో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సీజన్‌లో వర్షాలు కురవకపోవడం వల్ల పంటలు ఎండుతున్నాయని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే జీవరాశులకు సైతం ఇబ్బందులు తప్పవని అన్నారు. వర్షాలు కురిసేలా కరుణించాలని అల్లాను ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

మైనర్‌లకు వాహనాలు ఇవ్వొద్దు

రాజాపూర్: మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని రాజాపూర్ ఎస్‌ఐ వెంకటొరెడ్డి అన్నారు. ఆదివారం మండల శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి.. అవగాహన కల్పించారు. వాహనదారులు తమ సరైన పత్రాలు కల్గి ఉండాలని, డ్రైవింగ్‌లైసెన్స్ తప్పినిసరి అని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిన్నచింతకుంట: మద్దూర్ గ్రామంలోని ఊకచెట్టు వాగు నుంచి ఆదివారం తెల్లవారుజామున రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొన్న పోలీసులు స్టేషన్‌కు తరలించారు. అక్రమ ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో చర్యలు తీసుకున్నారు. ట్రాక్టర్ యాజమానులు దామోదర్, విజయ్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శేఖర్ తెలిపారు.

'ఆలన్న' యాప్‌ను వినియోగించుకోవాలి

అడ్డాకుల: నిరుద్యోగ యువతీ, యువకులు 'ఆలన్న యువ ఉద్యోగ యాప్'ను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్ కోరారు. మూసాపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ఆదివారం యాప్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల సమాచారం, నిరుద్యోగులకు ఉచిత ఉద్యోగ శిక్షణను యాప్ ద్వారా అందించేందుకు ఏర్పాటు చేశారన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిపుణులైన వారితో శిక్షణ ఇప్పించే ఏర్పాటు చేసినందున నియోజకవర్గంలోని నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ చంద్రశేఖర్, కోఆప్షన్ జమీర్, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మ, కొండయ్య, శివరాములు, రఘుపతిరెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శరత్‌గౌడ్, రవి తదితరులు ఉన్నారు.



ఓటరుగా నమోదు చేసుకోండి



వెన్నాచేడ్‌లో కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుంటున్న యువకులు



మహబూబ్‌నగర్ రూరల్: అర్బన్ తహసీల్దార్ నాగార్జున ఆదివారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఓటరుగా నమోదైన వారు జాబితాలో వివరాలు పరిశీలించుకోవాలని అన్నారు. తప్పులు దొర్లితే బీఎల్‌ఓలను సంప్రదించి సవరించుకోవాలని అన్నారు. గిర్దావర్లు చైతన్య, నర్సింగ్‌లతో పాటు జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్లు ఉన్నారు.

కోయిల్‌కొండ: పేట జాయింట్ కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో రాంచందర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఆదివారం తనిఖీ చేశారు. తహసీల్దార్ భరత్‌గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ మురళీ పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: గ్రామాల్లో అర్హులైన వారు కొత్తగా ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని మండల తహసీల్దార్ యేసయ్య తెలిపారు. ఆదివారం గాధిర్యాల్‌లో ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. అదే విధంగా తప్పొప్పులున్నా సరిచేసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ యాదయ్య తదితరులు ఉన్నారు.

గండేడ్: డిప్యూటీ తహసీల్దార్ ఇంతియాజ్ ఆదివారం వెన్నాచేడ్‌లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి ఖలీం, బీఎల్‌ఓ సరిత పాల్గొన్నారు.

మిడ్జిల్: అర్హత కలిగిన వారందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు సూచించారు. ఆదివారం రాణిపేట్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తహసీల్దార్ రాజునాయక్, ఆర్ఐ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట: ఉంద్యాల, చిన్నచింతకుంట గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను రిటర్నింగ్ అధికారి నటరాజన్ ఆదివారం పరిశీలించారు. వసతులు కల్పించాలని సూచించారు. తహసీల్దార్ సువర్ణరాజు, ఆర్ఐ తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

జడ్చర్ల: గంగాపూర్ గ్రామంలో ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనువాసులు పాల్గొన్నారు.



రాణిపేటలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు



కోయిల్‌కొండలో..



ఉంద్యాలలో..



మహబూబ్‌నగర్‌లో వివరాలు తెలుసుకుంటున్న తహసీల్దార్

అదనపుగది నిర్మాణానికి భూమిపూజ

సాక్షి ఎఫెక్ట్..

దేవరకద్ర రూరల్: గద్దెగూడం ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు గది నిర్మాణంకోసం ఆదివారం భూమిపూజ చేశారు. గత నెల 20న 'వణికిస్తున్న బడులు' శీర్షికన 'సాక్షి 'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి.. ఆదేశాలు ఇవ్వడంతో చర్యలు తీసుకున్నారు. ఎంపీపీ రమాదేవి నిధుల నుంచి రూ. 12 లక్షలను కేటాయించారు. మొదటి విడతలో వచ్చిన రూ. 4 లక్షలతో పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సాక్షిలో ప్రచురితమైన కథనం

'భగీరథ' పైపులైన్‌కు మరమ్మతు



మరమ్మతు తర్వాత పైపులైన్

సాక్షి ఎఫెక్ట్..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కురిహిని శెట్టి కాలనీలో ఆరు నెలలుగా లీకేజీ అవుతున్న మిషన్ భగీరథ పథకం పైపులైన్‌ను ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు బాగు చేయించారు. ఇక్కడి కోట మైసమ్మ ఆలయ సమీపంలో లీకేజీ కారణంగా తాగునీరు వృథా అవుతుండడంతో ఈనెల 22న 'సాక్షి'లో 'భగీరథ పైపులైన్ లీకేజీ' అనే శీర్షికనక కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన మున్సిపల్ సిబ్బంది పనులు చేపట్టారు. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

స్టేషన్ మహబూబ్‌నగర్: వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఫయాజ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, నాయకులు ఎన్‌పీ వెంకటేశ్, సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మండల నాయకులు జి.రవీందర్, వై.విద్యాసాగర్‌గౌడ్ అన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో పర్యటించారు. గ్రామకమిటీలు, బూత్ కమిటీలను నియమించారు. రవినాయక్, జగన్, గౌస్, రామస్వామి, నరేష్, విఠల్, మహేందర్‌నాయక్, రఘునాథ్, ఎల్లప్ప, శివరాములు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుడికి పురస్కారం



సాక్షి నెట్‌వర్క్: అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజేశారు. జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ నాటకరంగ కళాకారుడు ప్రభాకరాచారికి పురస్కారం అందజేసి సన్మానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వేణుగోపాలాచారీ, దైవజ్ఞాశర్మ, ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు. హన్వాడ మండలపరిధిలోని చిన్నదర్పల్లికి చెందిన ఎస్ నర్సిములు అవార్డు సొంతం చేసుకున్నారు. జడర్ల పరిధిలో బీసీ జాతీయ నాయకుడు ఎల్ నిరంజన్ అవార్డు దక్కించుకున్నారు.

బంగారు మైసమ్మ బోనాలు

జడ్చర్ల టౌన్: జాతీయరహదారి(44వనెంబరు)పై కావేరమ్మపేట వద్ద ఉన్న బంగారుమైసమ్మ బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కావేరమ్మపేట నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్‌రెడ్డి, బీజేపీ నాయకురాలు బాలత్రిపురసుందరి తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్: ముదిరెడ్డిపల్లిలో ఆదివారం కోటమైసమ్మ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పెంటయ్య, ఎంపీటీసీ శేఖర్‌గౌడ్‌తో పాటు గ్రామపెద్దలు బోనాలకు స్వాగతం పలికారు.



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఘనంగా బీరప్పస్వామి ఉత్సవాలు

భూత్పూర్: మద్దిగట్లలో ఆదివారం బీరప్పస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామి ఊరేగింపులో ఎంపీపీ కదిరె శేఖర్ రెడ్డి, సర్పంచ్ ప్రియాంకలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. విండో డైరెక్టర్ రాంరెడ్డి, నాయకులు యాదవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ చెంత భక్తుల సందడి

నవాబుపేట: మండల పరిధిలోని మైసమ్మ దేవాలయం చెంత భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం కావటంతో జనం ఎక్కువగా వచ్చారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీనివాస కల్యాణం



వేడుకల్లో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: శ్రావణమాసం సందర్భంగా జిల్లా కేంద్రం బ్రాహ్మణవాడీలోని వాసవీహాల్‌లో ఆదివారం రాత్రి శ్రీనివాస కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి ఆలయం ప్రధాన అర్చకులు గౌండ్యాల రాఘవేంద్రశర్మ మహోత్సవాన్ని జరిపించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మిర్యాల వేణుగోపాల్, కోశాధికారి తల్లం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసేవారిని ఆదరించాలి

జడ్చర్ల: నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడిన తనను మరోసారి ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం గౌరీశంకర్ కాలనీ, సత్యనారాయణ స్వామి కాలనీల్లో పర్యటించారు. కాలనీల వాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. డ్రెయినేజీ, రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టే కమ్యూనిటీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. పాలమూరు ఎత్తిపోతల చేపట్టి సస్యశ్యామలం చేసేందుకు చొరవ చూపించినట్లు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ గెలుస్తుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్, ట్రాన్స్‌కో ఏడీ శ్రీనువాసులు, ఏఈ ప్రవీణ్, కౌన్సిలర్ సతీష్, మంచని పాండయ్య పాల్గొన్నారు.



కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

తెలంగాణలో కులవృత్తులకు పునర్జీవం



గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: ప్రత్యేకంగా నీరా పాలసీ తీసుకొచ్చి ఆ వృత్తిపై ఆధారపడిన గౌడ కులస్తులకు అండగా నిలిచామని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఎనుగొండలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జిల్లా గౌడ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాతే కులవృత్తులకు పునరుజ్జీవం లభించిందన్నారు. రాష్ట్ర గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పుల్లెల రవీందర్‌గౌడ్, గౌడ హాస్టల్ అధ్యక్షుడు చక్రవర్తిగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్‌కుమార్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నియోనేటల్ 108 అంబులెన్స్‌ను ప్రారంభించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భాస్కర్‌నాయక్, 108 జిల్లా ఇన్‌చార్జ్ రవి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు క్లాక్‌టవర్ సమీపంలోని కమ్యూనిటీ హాల్‌లో కాశికాపుడి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. సంఘ భవన పునర్నిర్మాణానికి మంత్రి రూ.50 లక్షలు, మహిళా భవనం కోసం మరో రూ.20 లక్షలు మంజూరు చేశారు.

సన్మానం

మహబూబ్‌నగర్ రూరల్: గౌడ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌడ విద్యార్థులు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ విశాలాక్షిని ఘనంగా సత్కరించారు.

దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమం

జడ్చర్ల టౌన్: సీఐటీయూ దేశవ్యాప్తంగా బలోపేతమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మిస్తుందని ఆ సంఘ రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్ అన్నారు. ఆదివారం జడ్చర్ల సంఘ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కృష్ణతోపాటు నాయకులు కిల్లెగోపాల్ సమక్షంలో సీఐటీయూలో చేరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్, కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సహయ కార్యదర్శి తెలుగు సత్తయ్య పాల్గొన్నారు.

హాఫ్ మారథాన్‌లో ప్రతిభ



జడ్చర్ల టౌన్: హైదరాబాద్‌లో రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన హాఫ్‌మారథాన్ (21కి.మీ పరుగు)లో నియోజకవర్గ వాసులు పలువురు పతకాలు సాధించారు. వీరిలో రామకృష్ణ, జి. గోపాల్, శ్రీనివాసులు ఉన్నారు. అలాగే 10కే రన్‌లో దేపల్లి శ్రీనివాస్, చిట్యాల శ్రీనివాస్, చంద్రశేఖర్, కుమారస్వామి, శ్రీనివాసులు, అరవింద్ శర్మ, ఆనందరావు, బి.సాయిరాం, భీమ్‌రాజ్ పతకాలు సాధించారు. ఈ మేరకు జడ్చర్ల వాకర్స్, రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

'ప్రణవ శతకం' పుస్తకావిష్కరణ



స్టేషన్ మహబూబ్‌నగర్: ఏపూరీ కిష్టప్ప రచించిన 'ప్రణవ శతకం' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని దయానంద విద్యామందిర్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్యసమాజ్ మహామంత్రి సార్వదేశిక్ ఆర్యప్రతినిధి విఠల్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమాత్మతత్వం తెలుసుకోవడం సులభతరం కాదన్నారు. పరమాత్మ సర్వవ్యాపకుడు, సర్వాంతరామి అని, దీనిపై శతకం రావడం గొప్ప విషయమని అన్నారు. దొరవేటి చెన్నయ్య పుస్తకాన్ని సమీక్షించారు. అంజిలయ్య, డాక్టర్ సీహెచ్.చంద్రయ్య, మనోహర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎ.శ్రీనివాస్, కె.లక్ష్మణ్‌గౌడ్, జగన్నాథరాజు, నరహరిరాజు, భాగన్నగౌడ్ పాల్గొన్నారు.

ఐరన్ వస్తువుల అపహరణకు యత్నం

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని ఫిజియోథెరపి విభాగంలో ఉన్న ఐరన్ వస్తువులు దొంగతనం చేయడానికి ప్రయత్నించిన మేకలబండకు చెందిన మునీర్ ఆదివారం ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఆస్పత్రి సిబ్బంది అతడిని పట్టుకున్నారు. టూటౌన్ పోలీసులకు సమాచారం అందించారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



మహబూబ్‌నగర్ క్రీడలు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సీపీఐ పట్టణ ఉపాధ్యక్షుడు కోటకదిర నర్సిములు అన్నారు. మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీహనుమాన్ కరాటే అసోసియేషన్ ఫౌండర్ కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో ఆదివారం బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సిములు క్రీడల్లో రాణించేవారు చదువులోనూ ముందుంటారని వివరించారు. మాస్టర్ వెంకటేశ్ మాట్లాడుతూ పరీక్షలో విద్యార్థులు వివిధ సాధించినట్లు తెలిపారు. లక్ష్మీనారాయణ, సురేష్‌కుమార్, శివకుమార్, గోపాల్ చౌహాన్, మహేష్, వెంకటేశ్, బుచ్చన్న, పాల్గొన్నారు.

భూత్పూర్: అన్నాసాగర్‌లోని సన్‌రైజ్ పాఠశాల విద్యార్థులు జడ్చర్లలో జరిగిన కరాటే పోటీల్లో బంగారు పతకాలు సాధించగా ఆదివారం కరస్పాండెంట్ క్రిష్ణమోహన్ అభినందించారు. మాస్టర్లు బహుమతులను అందజేశారు.

నాణ్యత లేకుండా సీసీల నిర్మాణం

చిన్నచింతకుంట: నాణ్యతా లోపంతో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టి అధికారులు నిధులు దుర్వినియోగం చేశారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గ్రామానికి గత సంవత్సరం సీసీరోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. కోటికి పైగా నిధులు మంజూరు చేసిందన్నారు. అధికారులు, సర్పంచ్ కుమ్మక్కై నాసిరకంగా రోడ్ల నిర్మాణం చేశారని అన్నారు. దీంతో ఏడాది గడవకముందే సీసీరోడ్లు దెబ్బతిన్నాయని అన్నారు. గతంలో పై అధికారులకు ఫిర్యాదు చేయగా నాణ్యత లోపంతో నిర్మించారని ధ్రువీకరించారని, నిధులను రికవరీ చేస్తామని చెప్పారన్నారు. కానీ నేటికీ చేయలేదని పేర్కొన్నారు. దీంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఇప్పటికైనా నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు చూడాలన్నారు.

దేవరకద్ర: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా చేసుకుని పార్టీ బలోపేతానికి కలిసి కట్టుగా పని చేద్దామని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నంబిరాజు అన్నారు. ఆదివారం దేవరకద్ర మండల కేంద్రంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యజ్ఞభూపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రమేశ్, మండల అధ్యక్షులు అంజన్‌కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

వివాహానికి ఆర్థికసాయం

బాలానగర్: మండలకేంద్రంలోని దాసరి ఎల్లమ్మ కుమార్తె వివాహానికి బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు గుడిసెల యాదయ్య రూ. 5016 ఆర్థికసాయం ఆదివారం అందజేశారు. దాసరి చిన్న, రవి కుమార్, శ్రీనివాస్ ఉన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: దోమల నివారణ కోసం మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఆదివారం స్థానిక హనుమాన్‌పురా, హబీబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో సిబ్బంది ప్రత్యేక వాహనం ద్వారా ఫాగింగ్ చేశారు.